అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

పత్తిపాకలో విషాదం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 90 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 28 మార్చి 2026


# కమనీయం.. సీతారామ కళ్యాణం

**మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్సవం**

**పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు**

**రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు**

**పలువురు మంత్రులు, ప్రముఖుల రాక**






**భద్రాచలం,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతా రాముల కల్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీ యంగా సాగింది. రాము లవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే మిగతా2లో...

## అయోధ్యలో అద్భుత ఘట్టం
# ఆవిష్కృతం

**బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం**

**తిలకించి, పులకించిన భక్తజనం**



**అయోధ్య,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించిపోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను మిగతా2లో...

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

- మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్







## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

- తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

**● 25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా... ● మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా... ● శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా... ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన**

**నిజామాబాద్,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. మిగతా2లో...



## పశ్చిమాసియాలో
# ఘర్షణలు

**● హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల..?**

**● తాజా పరిస్థితులపై సిఎంలో ప్రధాని మోడీ చర్చ**



**న్యూఢిల్లీ,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని మిగతా2లో...

## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

**● యాత్రను ప్రారంభించిన గవర్నర్ శుక్లా**

**● బందోబస్తు పర్యవేక్షించిన సిపి సజ్జన్నార్**



**హైదరాబాద్,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో శ్రీరామ నవమి శోభాయాత్రను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఇది కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైందని.. ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు మిగతా2లో...



## తుంగభద్రలో మునిగి
# నలుగురు మృతి

**కర్నూలు,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** తుంగభద్ర నదిలో స్నానానికి దిగి నలుగురు మృతి చెందిన దుర్ఘటన శుక్రవారం కర్నూలు జిల్లా కోసిగి ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద జరిగింది. పెండ్లి వేడుకలో పాల్గొనడానికి కర్నాటకలోని మాన్వికి చెందిన 15 మంది రెండు రోజుల క్రితం కందుకూరు గ్రామానికి వచ్చారు. వివాహం ముగిసిన తర్వాత ఈరోజు ఉదయం వారంతా సరదాగా తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో దిగిన నలుగురు ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

- కుప్పంలో పలువురికి కుట్టుమిషన్లు పంపిణీ



**చిత్తూరు,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిగతా2లో...

# పశ్చిమాసియాలో ఘర్షణలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మార్గదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

# కమనీయం..సీతారామ కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)

పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబ సమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

# పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

- సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ
- పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం
- పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై 10 తగ్గిస్తూ ఆదేశం




**న్యూఢిల్లీ,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగు తున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్‌ల ఎగుమతిపై సుంకాన్ని విధించిం ది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ.. చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుందన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

# ఇరాన్‌పై దాడులు తీవ్రం

- జానావాసలపై దాడిలో 26మంది మృతి



**టెహ్రాన్,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఇరాన్‌లోని ఇస్ఫాహాన్‌లో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. నివాసాలపై దాడి చేయడంతో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 26 మంది మరణించినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడుల్లో ఏడుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నారని పేర్కొంది.గత నెల 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేసింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, చమురు కష్టాలు మొదలయ్యాయి. ఇక హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. అంతేకాకుండా ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలకు చెందిన ఆయిల్ ట్యాంకర్లను విడిచిపెట్టబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆపో-మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎలాన్ చేశారు.

ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షిం చేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయో ధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్య క్షంగా వీక్షిం చారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదా లతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్య భగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

# కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

**న్యూఢిల్లీ,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు.న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్ట్రాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

# మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

**హైదరాబాద్,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరఠ్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు. నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని సజ్జనార్ కోరారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు.ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు. ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే విజయవాడ, అనంతపురంలో కూడా తలసేమియా సెంటర్లు ప్రారంభిస్తామని నారా భువనేశ్వరి ప్రకటించారు.

# గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాదబద్ధంగా పండితులు కళ్యాణతో వసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.


# పత్తిపాకలో విషాదం

- కోతుల నుంచి తప్పించుకోబోయి వ్యక్తి మృతి..!
- గుట్టల ధ్వంసం.. వన్యప్రాణుల వలస.. వెరసి నిండు ప్రాణం బలి...
- స్టోన్ క్రషర్ బోర్ బ్లాస్టింగ్స్ వల్లే గ్రామాల్లోకి చేరుతున్న కోతులు...
- మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- దామెర రాజేందర్ సీనియర్ జర్నలిస్ట్, సహజ వనరుల పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు





**శాయంపేట,మార్చి 27 (పీసిడబ్ల్యూ న్యూస్):** ప్రకృతిని కాపాడాల్సిన మనిషి, స్వార్థం కోసం చేసే పర్యావరణ విధ్వంసం తిరగబడితే ఎలా ఉంటుందో హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాకలో జరిగిన విషాద ఘటన నిరూపిస్తోంది. క్రషర్ల పేలుళ్లతో గుట్టలు కరిగిపోతుండటంతో, నిలువనీడ లేని వన్యప్రాణులు ఊర్లపై పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఊర్లోకి కోతులు వచ్చాయి. తమ ఇంటి పైకి వచ్చిన కోతుల నుంచి తప్పించుకోబోయి తడుక కరుణాకర్ అనే ఎల్ఐసి ఏజెంట్ తన భవనంపై నుంచి పడి మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. **అసలేం జరిగింది..?** శుక్రవారం శ్రీరామ నవమి పర్వదినాన పత్తిపాక గ్రామంలో విషాదం అలుముకుంది. స్థానిక ఎల్ఐసి ఏజెంట్ కరుణాకర్ తన ఇంటి భవనంపై ఉన్న సమయంలో అకస్మాత్తుగా కోతుల వచ్చాయి. వాటి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో కాలు జారి భవనం పైనుంచి కింద పడిపోయారు. తీవ్ర గాయాలైన కరుణాకర్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగానే ప్రాణాలు విడిచారు. పండుగ పూట ఒక నిండు ప్రాణం గాల్లో కలవడంతో గ్రామం ఉలిక్కిపడింది. **బోర్ బ్లాస్టింగ్గే కారణమా..?** ఈ ప్రమాదానికి మూలకారణం గ్రామ సమీపంలోని గుట్టల్లో జరుగుతున్న బోర్ బ్లాస్టింగ్ (బాంబు పేలుళ్లు) అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రషర్ల నిర్వహణలో యాజమాన్యాలు కనీస నిబంధనలు పాటించడం లేదని, భారీ శబ్దాలతో పేలుళ్లు జరుపుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుట్టల్లో ఉండాల్సిన కోతులు, అడవి పందులు, నెమళ్లు ఈ పేలుళ్ల ధాటికి భయాందోళనకు గురై జనావాసాల్లోకి, పంట పొలాల్లోకి వస్తున్నాయి. గుట్టలను పిండి చేస్తుండటంతో వన్యప్రాణులు తమ సహజసిద్ధమైన ఆశ్రయాన్ని కోల్పోయి, ఆహారం కోసం ఊర్ల మీద పడుతున్నాయని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్లాస్టింగ్స్‌ను నిలిపివేయకపోతే, వన్యప్రాణుల దాడులు మరిన్ని ప్రాణాలను బలిగొనే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. **మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: దామెర రాజేందర్ సీనియర్ జర్నలిస్ట్, సహజ వనరుల పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు** కోతుల నుంచి తప్పించుకోబోయి భవనం పైనుంచి కిందపడి మృతి చెందిన తడుక కరుణాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులను జనావాసాల్లోకి నెడుతున్న క్రషర్లపై నిర్వహణను కట్టడి చేయాలి. మృతుడి కుటుంబానికి తక్షణమే సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించాలి.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం



**నడికూడ/ధర్మారం,మార్చి 27 (పీసిడబ్ల్యూ న్యూస్):** ధర్మారం గ్రామంలోని స్థానిక శ్రీ హనుమంతుని మందిర ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని వీక్షించేందుకు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. **ఘనంగా నిర్వహణ** ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకను అత్యంత నిష్ఠతో, విజయవంతంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య సీతారాముల వివాహ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ముఖ్య అతిథులుగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ధర్మారం ఉపసర్పంచ్ పల్లె వెంకన్న గౌడ్, ఓడిసిఎంఎస్ మాజీ వైస్ ఛైర్మన్ గోల్కొండ సదానందం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. **అన్నప్రసాద వితరణ** కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ గావించారు. భారీ సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి, ఆ సీతారామచంద్రుల కృపకు పాత్రులైనందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

# చెరువు శిఖరంలో అక్రమ నిర్మాణం

- రెవెన్యూ శాఖ నిర్లక్ష్యంపై ఆరోపణలు



**ఏటూరునాగారం,మార్చి 27 (పీసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆకులవారి ఘనపురం గ్రామంలో చెరువు శిఖర ప్రాంతంలో అక్రమంగా ఇల్లు నిర్మాణం జరుగుతున్న ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎస్టీ హాస్టల్ వెనుక ఉన్న చెరువులో గోడలు కట్టి నిర్మాణం చేపడుతుండటంపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు** ఈ అంశంపై పలుమార్లు రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పి.సి.డబ్ల్యూ ప్రతినిధి ఎమ్మార్వోను సంప్రదించగా, "ఆరాయించి చర్యలు తీసుకుంటాం" అని స్పందించినట్లు సమాచారం. అయితే, వాట్సాప్ ద్వారా ఫోటోలు పంపించిన తరువాత అధికారులు కేవలం స్థలాన్ని పరిశీలించడానికే పరిమితమయ్యారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. **విభిన్న ప్రకటనలు గందరగోళం** రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) "గోడలు, దర్వాజా తొలగించాం" అని చెప్పినా, స్థలంలో నిర్మాణం కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. **ద్వంద్వ వైఖరిపై ప్రశ్నలు** ప్రభుత్వ భూముల్లో లేదా ఆర్టీసీ డిపో ప్రాంతాల్లో చిన్న పనులకే అనుమతులు తప్పనిసరి చేస్తున్న అధికారులు, చెరువుల వంటి ప్రజా వనరుల్లో అక్రమ నిర్మాణాలను ఎలా కొనసాగనిస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజల విషయంలో వెంటనే చర్యలు తీసుకుంటారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. **తక్షణ చర్యల కోసం డిమాండ్** చెరువుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ కాకులమర్రి శ్రీలత







**ఏటూరునాగారం, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మన ఏటూరునాగారం పుణ్యక్షేత్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కనులపండువగా నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకలో ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ, శ్రీరామచంద్రుడు ధర్మానికి ప్రతిరూపమైతే, సీతమ్మ తల్లి సహనానికి, అనురాగానికి నిలువుటద్దమని పేర్కొన్నారు. వారి కళ్యాణం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా లోక కల్యాణానికి ప్రతీక అని చెప్పారు. తండ్రి మాట కోసం రాజ్యాన్ని త్యజించిన రాముడి త్యాగం, కష్టసుఖాల్లో భర్త వెంటే నడిచిన సీతమ్మ ఆదర్శం నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. అటువంటి దివ్య దంపతుల కళ్యాణాన్ని ఏటూరునాగారంలో నిర్వహించుకోవడం అందరి అదృష్టమని తెలిపారు. రామరాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించినట్లే, మన ఏటూరునాగారం మరియు ములుగు జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, శాంతిసౌఖ్యాలతో వర్ధిల్లాలని సీతారామచంద్రస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధి దిశగా పయనిస్తూ ప్రతి ఇంటా సంతోషం నిండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.

# ఆపదలో 'ఆపద్బాంధవుడు'... ప్రాణం నిలిపే 108 చక్రం

- ఒక్క ఫోన్ కాల్... ఒక నిండు ప్రాణం



**ఏటూరునాగారం, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే ఆపద్బాంధవ సేవగా 108 అంబులెన్స్ సేవలు ములుగు జిల్లాలో ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందుతున్నాయి. ప్రమాదం, అనారోగ్యం, ప్రసూతి వంటి క్లిష్ట పరిస్థితుల్లో కేవలం ఒక ఫోన్ కాల్‌తో సకాలంలో చేరుకుని ప్రాణాలను నిలబెట్టే సేవగా నిలుస్తున్నాయి. ఇటీవల జిల్లాలోని ఒక గ్రామంలో గుండె నొప్పితో కుప్పకూలిన వృద్ధురాలికి కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించగా, క్షణాల్లో అంబులెన్స్ చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రికి తరలించింది. సమయానికి అందిన సేవలతో ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఇలాంటి ఘటనలు జిల్లాలో తరచూ చోటుచేసుకుంటూ 108 సేవల ప్రాముఖ్యతను చాటుతున్నాయి. **గణాంకాలు చెబుతున్న సేవల విస్తృతి** మార్చి 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు ములుగు జిల్లాలో మొత్తం 18,886 అత్యవసర కేసులు 108 అంబులెన్స్ ద్వారా నిర్వహించబడ్డాయి. **కేసుల వివరాలు ఇలా ఉన్నాయి:** రోడ్డు ప్రమాదాలు 1,569 గర్భిణీ కేసులు 2,461 అకస్మారక స్థితి 827 కడుపు నొప్పి 2,437 శ్వాసకోశ సమస్యలు 1,251 గృహ ప్రమాదాలు 953 గుండె సంబంధిత కేసులు 932 పురుగుమందు/విషప్రయోగం 863 మూర్ఛ/ఫిట్స్ 647 ఆత్మహత్య యత్నాలు 368 పక్షవాతం 271 జంతు దాడులు 445 కాలిన గాయాలు 47 ఇతర వ్యాధులు 5,816 ఈ గణాంకాలను ఉమ్మడి వరంగల్ జిల్లా 108,102 అత్యవసర సేవల ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్, ములుగు జిల్లా మేనేజర్ రాజు కుమార్ వెల్లడించారు. **ప్రతి పల్లెకు చేరుతున్న అత్యవసర సేవలు** ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాల వరకూ 108 అంబులెన్స్ సేవలు విస్తరించి, అత్యవసర సమయాల్లో ఉచితంగా వైద్య సహాయం అందిస్తున్నాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ప్రమాద బాధితులకు ఈ సేవలు ప్రాణాధారంగా మారుతున్నాయి. **ప్రజల నుంచి హర్షం** ప్రాణాల కోసం సమయంతో పోటీ పడుతూ సేవలందిస్తున్న 108 సిబ్బందిపై జిల్లా ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆశాకిరణంగా నిలుస్తున్న ఈ సేవలను మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలతో కదిలి వచ్చిన గ్రామ సర్పంచ్ కవితా బాలకృష్ణ

- గ్రామ సర్పంచ్-కవితా బాలకృష్ణ కలిగిన అరుదైన గౌరవం.
- అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం తిలకించిన భక్తులు
- రామ, లక్ష్మణ ,సీతా, హనుమాన్‌లను కోలాటంతో మహిళలు ఊరేగింపు.
- భారీగా తరలి వచ్చిన జనం











**తొర్రూరు ప్రతినిధి ,మార్చి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గతంలో చూడాలనుకున్న వారికి రేడియో సందేశాన్ని వినటమే తప్ప కనులారా వీక్షించిన వారు తక్కువ ఇది ఒకనాటి మాట. టీవీలు వచ్చిన అనంతరం భద్రాచలం రాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించేందుకు తండోపతండాలుగా టీవీల ముందు కూర్చుని కళ్యాణం జరిగే సంఘటన పూర్తిగా తిలకించేవారు. నేడు గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ సర్పంచులు నిర్వహించటం ఆనవాయితీగా వస్తున్న పండుగ ఇది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తూర్ గ్రామంలో శుక్రవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా కొనసాగింది. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గ్రామంలో రామ, లక్ష్మణులను కూతురు అహల్య మన్మోహన్ రెడ్డి లు రామలక్ష్మణులను తయారుచేసి ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు రావడం జరిగింది. అలాగే హనుమంతుడిని మెరుగు మల్లేష్ గౌడ్ ఎంతో ముచ్చటగా ముస్తాబు చేసి మహిళలు కోలాటంతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం సింగరం కిరణ్ కుమార్ దంపతులు సీతమ్మవారి ముస్తాబు చేసి పెళ్లి పందిరిలోకి తీసుకువచ్చారు. వేదమంత్రాలతో పూజారులు పూజలు నిర్వహించి కళ్యాణ వేదిక పైకి తీసుకువచ్చారు. గ్రామంలో అరుదైన గౌరవం తో గ్రామ సర్పంచ్ విషంపల్లి కవితా బాలకృష్ణ మంగళ వాయిద్యాలతో పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను కళ్యాణ మండపం లోకి తీసుకువచ్చి పూజారులకు అప్పగించారు. సీతారాముల కళ్యాణం చూతము రారండి చూసిన వారికి చూడముచ్చట పుణ్యపురుషులకు ధన్య భాగ్యమట వందలాది మంది జనం సీతమ్మ వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి వారి ఆశీస్సు పొంది ప్రసాదాలు అందుకుని వెళ్లారు. కల్యాణ వేడుకకు ముస్తాబు చేసిన మాజీ సర్పంచ్ బాలకృష్ణ తన మిత్ర బృందంతో అలాగే వాళ్ళు సభ్యులతో, ప్రముఖ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. భద్రాచలంలో రాముల వారి కళ్యాణం ఎలా జరుగుతుందో ఇక్కడ కూడా అలాగే జరిపించినందుకు గ్రామ సర్పంచ్ కవితా బాలకృష్ణకు కళ్యాణానికి వచ్చిన భక్తులందరూ వారికి దీవెనలు అందించారు.

# పండుగలకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు

**• గంగాధర మండలంలో శ్రీరామ నవమి వేడుకల్లో**

**పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**గంగాధర మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పరమల్యాలలో కొండగట్టు దేవాలయం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు శ్రీరామనవమి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మండల సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, కురిక్యాల సర్పంచ్ కాదరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్,కర్ర బాపు రెడ్డి,మేర్గ కొండయ్య, గుండారపు మధు,కనకట్ల తిరుపతి, కర్ర కార్తిక్ రెడ్డి, మ్యాక వినోద్,గుండారపు సంపత్,అదుర్తి ఎల్లయ్య, రాగుల సుధాకర్,శనిగరపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు పునరుద్ధరించబడిన తాగునీటి సరఫరా





**ఏటూరునాగారం, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు రోజులుగా నిలిచిపోయిన తాగునీటి సరఫరా సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ మరమ్మతు పనులు శుక్రవారం సాయంత్రానికి విజయవంతంగా పూర్తయ్యాయి. విద్యుత్ శాఖ పనుల సందర్భంగా ప్రమాదవశాత్తు పైపులైన్ దెబ్బతినడంతో గ్రామంలో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను సవాల్‌గా స్వీకరించిన సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు, వార్డు సభ్యులు బట్టు మానస గోపి ప్రత్యేక చొరవ తీసుకుని మూడు రోజుల పాటు అహర్నిశలు శ్రమించారు. వారి పర్యవేక్షణలో మరమ్మతు పనులు వేగవంతంగా కొనసాగాయి. పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి ఇతర ప్రాంతాల నుంచి ప్రత్యేక వెల్డింగ్ యంత్రాలు, అవసరమైన సామాగ్రిని తెప్పించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. పైపులైన్‌లోని లీకేజీలను పూర్తిగా అరికట్టి, శనివారం ఉదయం నుంచే గ్రామమంతటా తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "పైపులైన్ దెబ్బతినడం వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు మాకు తెలుసు. ఈ క్లిష్ట సమయంలో ఓపికతో సహకరించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. అలాగే, వార్డు సభ్యులు బట్టు మానస గోపి నిరంతరం సిబ్బందితో కలిసి పనిచేయడం వల్ల పనులు త్వరగా పూర్తయ్యాయని సర్పంచ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రొయ్యూరులో ఆధ్యాత్మిక శోభ శ్రీరామచంద్రుని పాద చెంత కాకులమర్రి లక్ష్మణ్ బాబు




**ఏటూరునాగారం, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. లోక కల్యాణార్థం నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి తమ సేవాభావాన్ని చాటుతూ, రొయ్యూరు దేవస్థానంలోని "ముత్యాల మండపం" నిర్మాణానికి లక్ష్మణ్ బాబు రూ. 25,000 విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించిన అనంతరం, కాకులమర్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "సీతారాముల ఆశీస్సులతో ఏటూరునాగారం మరియు ములుగు జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంచుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, స్థానిక సర్పంచ్ కవిరి అర్జున్, గుడి చైర్మన్ అల్లంల రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం లక్ష్మణ్, వార్డు సభ్యులు కొండగుర్ల తిరుపతి, కురుమ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభిరామ, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం...







**కరీంనగర్,మార్చి27(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పట్టాభిరామ, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుక లుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామి ల వేదమంత్రోత్సవాల తో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక కన్నుల పండుగ గా కొనసాగింది. వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ ధర్మరక్షణలో, ఆదర్శ పరిపాలనకు నిదర్శనం మన శ్రీరామచంద్రుడన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీ రామచంద్ర ప్రభువేనన్నారు. హిందూ బంధువులందరూ రాముడి అడుగుజాడల్లో నడుస్తూ, ధర్మబద్ధంగా జీవిస్తూ, ఐక్యంగా ముందు కొనసాగాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 18న తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ ( సుభాష్ నగర్ ) లో నిర్వహిస్తున్న హిందు సమ్మేళనం ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ ఐక్యతనే హిందూ సమాజానికి పెద్ద బలం లాంటిదన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కళ్యాణ మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకుతీర్థ, ప్రసాదము, అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ లను దేవాలయ కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ధర్మకర్తల సేవాసమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సల్ల రాజయ్య, మల్లేశం, సిరిపురం శ్రీనివాస్, చిందం ముత్యం, ఐతం వెంకన్న, శంకర శర్మ, బూట్ల కర్ణాకర్, రాజేందర్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, కుమార్, మొగిలి, మధు, మహేందర్, మృ త్యుంజయం, నారాయణ, భరత్, చిందం అంజి, కొత్తూరి శ్రీనివాస్, సాయి, అక్షయ్, రేవంత్ లతోపాటు మహిళా భక్తులు తదితరులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# పదోన్నతితో బదిలీ... సింగరేణి జమేదర్ విజేందర్‌కు ఘన వీడ్కోలు



**జూనియర్ ఇన్స్పెక్టర్‌గా మణుగూరుకు బదిలీ**

**సేవలను కొనియాడిన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది**

**సత్తుపల్లి, మార్చి 27 (పిసిడబ్ల్యు న్యూస్) :** సింగరేణి సత్తుపల్లి ఏరియాలోని జలగం వెంగళరావు ఉపరితల గనిలో సెక్యూరిటీ జమేదర్‌గా విధులు నిర్వహించిన బందెల విజేందర్ పదోన్నతి పొంది మణుగూరు జూనియర్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ అవుతున్న సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. జేవీఆర్ సి రిలే ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా విజేందర్‌ను పూలమాలలు వేసి సన్మానించి జ్ఞాపిక అందజేశారు. తన సేవా కాలంలో ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంక్షేమంపై చూపిన శ్రద్ధను సిబ్బంది ప్రత్యేకంగా ప్రస్తావించారు. విధులు నిర్వహించే ప్రాంతాల్లో అవసరమైన వసతులు కల్పించడంలో, సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో విజేందర్ తీసుకున్న చొరవను ప్రశంసించారు. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారిలో ఉత్సాహాన్ని నింపిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని సిబ్బంది పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ, తనకు అందించిన సహకారం మరువలేనిదని, అందరి ఆశీస్సులతో కొత్త బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తానని తెలిపారు. సత్తుపల్లి ప్రాంతంతో తనకున్న అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని భావోద్వేగంగా చెప్పారు. జూనియర్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన విజేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సిబ్బంది ఆకాంక్షించారు. ఆయన సేవలు సంస్థకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ఆత్మీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటీ యాక్టింగ్ జమేదార్ ఎన్. శ్రీనివాసరావు, సీనియర్ సెక్యూరిటీ గార్డులు కనకయ్య, బాలకిషన్, ఈ శ్రీనివాసరావు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ కొక్కెరగడ్డ నాగేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో సి రిలే ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడిగా మారిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**వైరా మండల పాఠశాలల్లో సమగ్ర పరిశీలన**

**విద్యా ప్రమాణాల పెంపుపై దిశానిర్దేశం**



**కల్లూరు , మార్చి 27 (పిసిడబ్ల్యు న్యూస్) :** విద్యా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఉపాధ్యాయుడిలా మారి పాఠశాలల్లో సమగ్ర పరిశీలన నిర్వహించారు. వైరా మండలంలోని ఎంపిపిఎస్ వైరా మరియు ఎంపిపిఎస్ గన్నవరం పాఠశాలలను సందర్శించిన ఆయన ఈసిఆర్, ఎడ్యుకేషన్ క్యాంప్రహెన్సివ్ రివ్యూ పరిధిలో వివిధ అంశాలను లోతుగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాలు, బోధన విధానాలు, విద్యార్థుల హాజరు, పాఠశాలల మౌలిక సదుపాయాలు వంటి కీలక అంశాలపై విశ్లేషణ చేపట్టారు. తరగతి గదుల్లో బోధన తీరును పరిశీలిస్తూ, విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. మండల విద్యాధికారి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సీఆర్‌పీలు, హెడ్ మాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలల సమగ్ర పనితీరును మెరుగుపరచడం, విద్యార్థుల అభ్యాస ఫలితాలను పెంపొందించడం, బోధనలో నాణ్యతను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిర్ణీత లక్ష్యాలను సమయానికి సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యాస పురోగతిని నిరంతరం పర్యవేక్షి స్తూ, వారికి అవసరమైన మద్దతు అందించాలని ఆదేశించారు. విద్యా రంగంలో నాణ్యత పెంపుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయన సందర్శన పాఠశాలల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# పెనుబల్లిలో రెవెన్యూ పనులపై సబ్ కలెక్టర్ సమగ్ర సమీక్ష

**• భూభారతి, మీ సేవ, ఎఫ్ఎస్సీ కార్డులు, భూ పరాయీకరణ అంశాలపై దిశానిర్దేశం**

**పెనుబల్లి, మార్చి 27 (పిసిడబ్ల్యు న్యూస్) :** పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రెవెన్యూ శాఖ సిబ్బందితో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భూభారతి కార్యక్రమం పురోగతి, రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ప్రజల నుండి అందిన వినతిపత్రాల పరిష్కారం, మీ సేవా సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ, ఎఫ్ఎస్సీ కార్డుల పంపిణీ, అలాగే ఈసిఆర్ భూ పరాయీకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి అంశంపై సంబంధిత అధికారులు ప్రస్తుత పరిస్థితిని వివరించగా, సబ్ కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, ప్రజలకు పారదర్శకంగా సమయానికి సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సమర్థంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వినతిపత్రాల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా, ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే లక్ష్యాలను సమయానికి సాధించేలా



ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి పనితీరును మెరుగుపరచాలని సబ్ కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. సమావేశం ద్వారా రెవెన్యూ శాఖ పనితీరులో మరింత చురుకుదనం తీసుకురావాలని అధికారులు అభిప్రాయపడ్డారు.

# సాగునీటి సరఫరాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**● పులిగుండాల గ్రామంలో పరిశీలన రైతులతో ముఖాముఖి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**




**కల్లూరు, మార్చి 27 (పిసిడబ్ల్యు న్యూస్) :** సాగునీటి సరఫరా నిరంతరంగా అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధికారులను ఆదేశించారు. కల్లూరు మండలంలోని పులిగుండాల గ్రామాన్ని సందర్శించిన ఆయన, అటవీ, సాగునీటి శాఖల అధికారులతో పాటు స్థానిక రైతులతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో ప్రస్తుత నీటి లభ్యత, పంపిణీ విధానం, సాగునీటి సరఫరా పరిస్థితులను సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా రబీ పంటల సాగుకు అవసరమైన నీరు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.నీటి వినియోగంలో సమర్థత పెంచడం అత్యవసరమని పేర్కొన్న సబ్ కలెక్టర్, ఎక్కడైనా లోపాలు లేదా అంతరాయాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర సాగునీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతులతో నేరుగా మాట్లాడిన ఆయన వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమన్వయంతో పనిచేస్తేనే పంటల దిగుబడి మెరుగుపడుతుందని తెలిపారు. సబ్ కలెక్టర్ పర్యటనతో రైతుల్లో నమ్మకం పెరిగిందని, సమస్యల పరిష్కారానికి అధికారులు ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గర్షకుర్తిలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**గంగాధర మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం, గర్శకుర్తి గ్రామంలో…శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని, శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని, ఆశీర్వాదాలు పొందారు. వేద మంత్రోచ్చారణల మధ్య పూజారులు సంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. హరే కృష్ణ హరే రామ మరియు శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో భక్తి పాటలు గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి, భక్తి గీతాలు, మంగళహారతులతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. భక్తులకు ఎస్ఎస్సి 95 96 బ్యాచ్ అన్న ప్రసాదం ఏర్పాటు చేసి, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఎస్ఎస్సి 95 96 బ్యాచ్ విద్యార్థులు మాట్లాడుతూ సుఖశాంతి, ఐశ్వర్యం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్న ప్రసాదం కార్యక్రమం మొదటిసారిగా చాలా విజయవంతం అయినది రాబోయే శ్రీరామ కళ్యాణం రోజున మా బ్యాచ్ మిత్రులు మేమే అన్న ప్రసాదం పెట్టాలని భగవంతున్ని కోరుకుంటున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో కాంగ్రెస్ నేతల సందడి





**కల్లూరు, మార్చి 27 (పిసిడబ్ల్యు న్యూస్) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పొన్నూరు వెంకటేశ్వరరావు నివాసంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తి శ్రద్ధలతో సాగింది. ఆయన ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొన్నూరు వెంకటేశ్వరరావు, ప్రముఖ నాయకులను శాలువాలతో సత్కరించారు. కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ ధారా రంగా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్లకుంట నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, 15వ వార్డు కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, షేక్ అఫ్రోజ్ తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీరాముని ఆదర్శాలను స్మరించుకుంటూ సమాజంలో ధర్మం, న్యాయం, ఐక్యత విలువలను పాటించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూలతను పెంపొందిస్తాయని, ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ వేడుకలో కాంగ్రెస్ నాయకులు నోటి కృష్ణారెడ్డి, ఉబ్బన ప్రభాకర్ రావు, తక్కెళ్ళపాడు దుర్గాప్రసాద్, మట్టా రామకృష్ణ, పెద్దబోయిన రామ నరసింహారావు, దామల సురేష్, రేపాకుల రామకృష్ణ, తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీను, తిరుపతి రావు, జల్ల యశ్వంత్, రాజు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్







**ములుగు, మార్చి 27 (పిసిడబ్ల్యు న్యూస్) :** శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి, గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి సీతా రాముల స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు బండారుపల్లి శ్రీ సీతారాముల ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారుఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంద్రత్ జయాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి,యూత్ నాయకులు చందు , విజయ్ యాదవ్, ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు ఆలయ కమిటీ చైర్మన్మరియు సీనియర్ నాయకులు యూత్ నాయకులు గ్రామ భక్తులు పాల్గొన్నారు

# రామానగర్‌లో సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా

**● భక్తి పారవశ్యంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, పసుమర్తి ● ఐక్యతకు నాంది పలికిన వేడుకలలో కౌన్సిలర్లు**

**కల్లూరు, మార్చి 27 (పిసిడబ్ల్యు న్యూస్) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్లూరు పట్టణంలోని రామానగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. రామానగర్ కమిటీ ఆహ్వానం మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావుతో పాటు కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కౌన్సిలర్లు కిష్టంశెట్టి లక్ష్మీకొండలు, ఉబ్బన రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.కళ్యాణ వేడుకలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు హర్షాతిరేకంతో పరవశించిపోయారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మికతను పరచి, భక్తి పారవశ్యాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు భక్తులతో కలిసి పూజలు నిర్వహిస్తూ, ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. చైర్మన్మోహన్ నాయక్, పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ శ్రీరాముని జీవితం ధర్మానికి ప్రతీక అని, సమాజంలో సత్యం, న్యాయం, ఐక్యత విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజాన్ని ఏకం చేస్తాయని, పరస్పర స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. హాజరైన నాయకులను నిర్వాహకులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రామానగర్ కాలనీలో జరిగిన ఈ వేడుక భక్తి, ఆనందం, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. కౌన్సిలర్లు ఉబ్బన



రాంబాబు, కిష్టం శెట్టి లక్ష్మీ కొండ లు, గ్రామస్తులు కుంచాల గురవయ్య పలువురు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం









**ములుగు మార్చి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం మహ్మద్ గౌస్ పల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పండితుడు నిమ్మటూరు శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించగా, సురావు యువరాజ్‌రజిత, పాలెపు కృష్ణప్రవళిక దంపతులు కళ్యాణంలో ప్రధానంగా పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాదాన్ని దుంపలపల్లి బుచ్చిరెడ్డిలలిత దంపతులు భక్తులకు వడ్డించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ప్రత్యేకంగా గ్రామంలోని ముస్లిం సోదరులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని సామరస్యాన్ని చాటడం విశేషం. కృష్ణారెడ్డి, రాజు, శ్రీధర్, అవినాష్, బిట్టు, బిక్షపతి, రాజ్‌కుమార్, రమేష్, రాకేష్ తదితరులు హాజరయ్యారు.


# మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బొడ్డుపల్లి శ్రీనివాస్



**హైదరాబాద్, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికల్లో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి జరిగిన ఎన్నికల్లో న్యాయవాది బొడ్డుపల్లి శ్రీనివాస్ ఘన విజయాన్ని సాధించారు.ఈ ఎన్నికల్లో మొత్తం 1281 ఓట్లు పోలవగా అందులోశ్రీనివాస్ 951 ఓట్లు సాధించగా, ప్రత్యర్థి అభ్యర్థి కి 330 ఓట్లు మాత్రమే పొందారు. శ్రీనివాస్ భారీ మెజారిటీతో విజయం సాధించి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విజయం తన ఒక్కడిదే కాదని, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి సభ్యుడిదేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో నిబద్ధతతో, నిజాయితీతో అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నందవరం ఆలయ అభివృద్ధికి రూ. 50 వేల విరాళం

**నంద్యాల మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**బనగానపల్లె మండల కేంద్రమైన నందవరంలోని ప్రసిద్ధ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధికి దాతలు భారీ విరాళం అందజేశారు. బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నర్ల వెంకట విష్ణువర్ధన్ రెడ్డి ధర్మపత్ని రేగటి సుధేష్ణ దేవి, వారి కుటుంబ సభ్యులు శుక్రవారం ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 50,000 నగదును చందా రూపంలో అందజేశారు. ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డిల సమక్షంలో ఈ మొత్తాన్ని ఆలయ అర్చకులకు అందజేశారు. దాతల ఉదారతను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వ్యవసాయ బావుల్లో ఈత కొట్టడం ప్రాణాలకు ముప్పు

- విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్.ఐ. పోచంపల్లి సతీష్





**చిట్యాల మార్చి 27(పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల ఎస్సై పోచంపల్లి సతీష్ ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ సందీప్, శుక్రవారం క్షేత్రస్థాయిలో బావుల వద్ద ఈత కొడుతున్న విద్యార్థులను కలిసి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: బావుల్లో లోతు తెలియకుండా దిగడం, నీటిలో నాచు లేదా బురద ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు .తల్లిదండ్రులకు తెలియకుండా బావుల వద్దకు రావడం సరికాదని, ప్రాణాల కంటే వినోదం ముఖ్యం కాదని విద్యార్థులకు హితవు పలికారు..వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులు ఇటువంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు.

# హర్యాతండా గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ

**రఘునాథపాలెం, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం హర్యాతండా గ్రామంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం ఈరోజు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ భక్తి భావంతో నిండిపోయింది.ఈ పవిత్ర వేడుకలో గ్రామ సర్పంచ్ స్వాతి, ఉప సర్పంచ్ శ్రీను నాయక్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తజనులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రాల ఘోషల మధ్య నిర్వహించిన కళ్యాణోత్సవం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందగా, ఆలయ ప్రాంగణం భజనలు, హారతులతో సందడి చేసింది. గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా ఈ వేడుక విజయవంతంగా కొనసాగింది.ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి, ఉప సర్పంచ్ శ్రీను నాయక్ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయురారోగ్యాలతో నిండిన జీవితం గడపాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించుకున్న భక్తులు ఆనందభరితులై స్వామివారి చల్లని దీవెనలు పొందారు. ఈ మహోత్సవం గ్రామంలో భక్తి, సంప్రదాయం మరియు సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.





# మల్లూరు ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

### భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి కలెక్టర్ టి.ఎస్. దివాకర

**ఏటూరునాగారం,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను వెంటనే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆలయాన్ని సందర్శించి, అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు.భక్తులకు పూర్తి సౌకర్యాలుఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు వస్తున్న నేపథ్యంలో:దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అవసరమైన అన్ని వసతులను కల్పించాలని కలెక్టర్ సూచించారుఅభివృద్ధి పనులపై దృష్టికలెక్టర్ సూచించిన ముఖ్య పనులు:ప్రధాన ఆర్చ్ నిర్మాణంరోడ్డు విస్తరణకళ్యాణ కట్ట నిర్మాణంకళ్యాణ మండపం ఏర్పాటుపార్కింగ్ స్థలాల అభివృద్ధిఈ అన్ని పనులపై సమగ్ర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) రూపొందించాలని అధికారులను ఆదేశించారు.సంప్రదాయాలకు భంగం కలగకూడదుఆలయ అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు: ఆలయ ఆచార సంప్రదాయాలకు ఎటువంటి ఆటంకం కలగకుండాభక్తి పరంపరను కాపాడుతూ పనులు

# దొనబండ గ్రామంలో శ్రీ సీతారామ నవమి కళ్యాణం వైభోగంగా నిర్వహణ





**రఘునాథపాలెం, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** దొనబండ గ్రామంలో శ్రీ సీతారామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ దేవాలయం ఆవరణలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు భక్తి భావనతో నిండిపోయాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేజవాత్ నవీన్ గారు ముఖ్యంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు మహిళలు, యువతతో పాటు భక్తజనులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.మంగళవాయిద్యాలు, వేదమంత్రాల ఘోషల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించబడగా, భక్తులు భక్తి పరవశంతో స్వామివారిని దర్శించుకుని శ్రీరామ నామస్మరణలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.గ్రామంలోని చిన్నా-పెద్దా అందరూ కలసి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలో ఐక్యత, భక్తి భావనలను ప్రతిబింబించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.

# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ గొల్ల కుమార్

**పెగడపల్లి,మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెగడపల్లి పుణ్యక్షేత్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ పవిత్ర వేడుకలో పంచాయతీ సర్పంచ్ గొల్ల కుమార్ పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, శ్రీరామచంద్రుడు ధర్మానికి ప్రతిరూపమైతే, సీతమ్మ తల్లి సహనానికి, అనురాగానికి ప్రతీక అని కొనియాడారు. వారి కళ్యాణం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా లోక కల్యాణానికి సంకేతమని పేర్కొన్నారు.తండ్రి మాట కోసం రాజ్యాన్ని త్యజించిన రాముడి త్యాగం, కష్టసుఖాల్లో భర్త వెంటే నడిచిన సీతమ్మ ఆదర్శం నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. అటువంటి దివ్య దంపతుల కళ్యాణాన్ని మన గ్రామంలో జరుపుకోవడం అందరి అదృష్టమని అన్నారు.రామరాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో



జీవించినట్లే, మన గ్రామ ప్రజలతో పాటు ములుగు జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ములుగు జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రతి ఇంటా సంతోషం నిండాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్లో భారీ బ్యాంకు మోసం RBL Bankలో రూ.100 కోట్ల స్కామ్, 10 మంది అరెస్ట్

**కరీంనగర్ టౌన్ మార్చి 27(పిసి డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ నగరంలో ఉన్న RBL బ్యాంక్‌లో భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. మ్యూల్ ఖాతాల ద్వారా సుమారు రూ.100 కోట్ల మేర నిధులు అక్రమంగా మళ్లించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడింది. పోలీసుల సమాచారం ప్రకారం, నకిలీ పత్రాలతో పలువురు వ్యక్తుల పేర్లపై ఖాతాలు తెరచి, వాటి ద్వారా అనుమానాస్పద లావాదేవీలు నిర్వహించారు. ఈ మొత్తాన్ని సైబర్ క్రైమ్ పద్ధతుల్లో ఇతర ఖాతాలకు బదిలీ చేయడం, హవాలా మార్గాల్లో నగదుగా మార్చడం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, ఇప్పటివరకు 10 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ




కొనసాగిస్తున్నారు. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయం ఉన్న అవకాశముందని, త్వరలోనే మరిన్ని అరెస్టులు ఉండవచ్చని వర్గాలు తెలిపాయి. బ్యాంకు అంతర్గత సిబ్బంది పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, సంబంధిత రికార్డులు, సీసీటీవీ దృశ్యాలు, డిజిటల్ లావాదేవీల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# శివాయిగూడెం గ్రామంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహణ



**రఘునాథపాలెం, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండలం శివాయిగూడెం గ్రామంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం ఈరోజు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. గ్రామ దేవాలయ ప్రాంగణం భక్తజనులతో కళకళలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ దివ్య కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ గారు, గ్రామ సర్పంచ్ సునీత గారు, ఉప సర్పంచ్ శారద గారు పాల్గొని స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు కోరుతూ ప్రార్థనలు చేశారు.మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రాల ఘోషల మధ్య జరిగిన సీతారాముల కళ్యాణం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు భారీ సంఖ్యలో హాజరై దివ్య కళ్యాణాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామంలో భక్తి, ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తూ సనాతన సంప్రదాయాలను కొనసాగిస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అహోబిలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**ఆళ్లగడ్డ మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. దిగువ అహోబిలంలోని శ్రీ సీతారామ స్వామి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం శ్రీ భూమి నీలా సమేత శ్రీ ప్రహ్లాద వరద స్వామి తో పాటు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులకు నవ కలశ తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహావిష్కరణ

### ఫంక్షన్ హాల్ ప్రారంభం, ఘనంగా సీతారాముల కళ్యాణం

**నడికూడ, మార్చి 27(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండలం వరికోల్ గ్రామంలో ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,పరకాల మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు



గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అదే విదంగా హాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అందించిన సహకారాన్ని గ్రామస్తులు అభినందించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సీతారాముల కళ్యాణం అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, ఉపసర్పంచ్ మురాల భుజంగరావు, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ్, వార్డు సభ్యులు పిట్ట మల్లేష్, నేరెళ్ల కరుణాకర్, పర్శ ఎల్లస్వామి, గజ్జి తిరుపతి, కురుమిల్ల శ్రీనివాస్, పర్శ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మిన్నంటిన రామనామ స్మరణ

- సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేతలు
- ధర్మ పరిరక్షణే లక్ష్యంగా అడుగులు వేయాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు





**ఖమ్మం ప్రతినిధి, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రుని జన్మదినం, సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కనులపండువగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లాలోని శుక్రవారం పలు ప్రాంతాల్లో పర్యటించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ఆయన తొలుత ఖానాపురం హవేలిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందిరా నగర్ రామాలయాన్ని దర్శించి స్వామివారి ఆశీస్సులు అందుకున్న ఆయన, అక్కడ జరుగుతున్న వేడుకలను పర్యవేక్షించి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా అనంతారం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న నెల్లూరు కోటేశ్వరరావు ప్రత్యేక హారతులను భక్తిశ్రద్ధలతో



స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వేడుకలను నిర్వహిస్తున్న శ్రీరామనవమి కమిటీ సభ్యులను, హిందూ బంధువులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రామరాజ్య స్థాపన లక్ష్యంగా, ధర్మ పరిరక్షణ దిశగా అడుగులు వేస్తున్న ప్రతి ఒక్కరి కృషి ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. హైదరాబాద్ కేంద్రంగా భారతీయ ధర్మాన్ని, సంస్కృతిని ముందుకు తీసుకుపోవడంలో అహర్నిశలు శ్రమిస్తున్న కమిటీ సభ్యుల కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించి వారిని



ప్రశంసించారు. జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీరాముడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా బీజేపీ నాయకులు అల్లిక అంజయ్య, ఆచంటి కోటేశ్వరరావు, వాకదాని రామకృష్ణ కార్యకర్తలు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని రామనామ స్మరణతో జిల్లాను భక్తిమయం చేశారు.

# మత సామరస్యానికి ఖమ్మంలో నిలువెత్తు నిదర్శనం

- మజ్జిగతో మానవత్వం.. దాహార్తి తీర్చిన దయా హృదయాలు
- కుల, మత భేదాలు మానవత్వం ముందు చిన్నవే
- శ్రీరామ నవమి సందర్భంగా ముస్లిం యువత సేవాస్ఫూర్తి

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ నిజాం పేటకు చెందిన నిజామ్స్ ముస్లిం యువత శుక్రవారం మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. వేసవి వేడి తాపాన్ని తట్టుకుంటూ శ్రీరామ నవమి పర్వదినాన కళ్యాణం దర్శనానికి వెళ్లి వస్తున్న హిందూ భక్తుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేపట్టారు. జెడ్పీ సెంటర్ నుంచి పాత బస్ స్టాండ్ వరకు రాకపోకలు సాగిస్తున్న భక్తుల కోసం నిజాంపేట్ మజీద్ మెయిన్ రోడ్ వద్ద ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. అక్కడుగా వెళ్లే ప్రతి భక్తుడికి ప్రేమతో, ఆనందంతో మజ్జిగ అందిస్తూ సేవాభావాన్ని చాటారు. గత 15 సంవత్సరాలుగా నిరంతరం ఈ సేవా కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నామని యువత తెలిపారు. గత ఏడాది భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి సన్నిధిలో కూడా ఇదే విధంగా మజ్జిగ పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈసారి సమయాభావం కారణంగా ఖమ్మంలోనే సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు కూడా పాల్గొని ఆర్టీసీ బస్సుల్లో



ప్రయాణిస్తున్న వారికి సైతం మజ్జిగ అందించడం విశేషం. మతాలకు అతీతంగా, మనుషుల మధ్య ప్రేమ, సానుభూతి, సహకారం పెంపొందించడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. "భారతదేశం ఒక కుటుంబండ అందరం సుఖశాంతులతో జీవించాలి" అని పేర్కొంటూ, కుల, మత భేదాలు మానవత్వం ముందు చిన్నవేనని ఈ యువత తమ సేవ ద్వారా చాటి చెప్పారు. మజ్జిగ గ్లాసుల్లో ప్రేమను పంచుతూడ మానవత్వానికి మతం లేదని నిరూపించిన నిజామ్స్ ముస్లిం యువతకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## అంబరానంటిన సీతారామచంద్రస్వామి
# కళ్యాణ మహోత్సవం

- ఖమ్మం సారధినగర్ శ్రీరామమందిరంలో ఈ కళ్యాణ మహోత్సవంలో వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణదాతగా తోట కుటుంబం










**ఖమ్మం ప్రతినిధి, మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 48 వ డివిజన్ సారధి నగర ప్రాంతంలో 1972లో స్థాపితమైన శ్రీరామ మందిరంలో ఆలయ కమిటీ సభ్యులు దాతలు కందికొండ అరవింద్, నాగవేణి కుటుంబ సభ్యులచే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆ స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి దైవదర్శనాన్ని పొందారు. తదనంతరం భక్తులు స్వామివారి కళ్యాణ మండపంలో కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన పలు తీర్థ ప్రసాదములు తోట కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట రామారావు మాట్లాడుతూ.. సారధినగర్ ప్రాంతంలో ఆనాడు కొందరి ముఖ్యులు ఆలోచన మేరకు అనేకమంది భక్తుల ప్రోత్సాహంతో 1972లో శ్రీరామ మందిరం నిర్మాణం చేసి ప్రతి సంవత్సరం భక్తులు అందిస్తున్న ఆదరాభిమానాలతో ఆ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించటం చాలా శుభ పరిణామం. ఇంతటి భక్తి పర్వమైన కార్యక్రమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం మా కుటుంబ సభ్యులకు ఆ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ రామ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం రావడం మేము చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని తెలియజేస్తూ, ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత పాలకుడు శ్రీరామచంద్రమూర్తి అని లోకకళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచిన ఆ శ్రీసీతారామచంద్ర ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అనేక మంది దాతలు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎన్.ప్రకాష్ జైన్....



**ఆదోని మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆదోని మండల పరిధిలో పర్వతాపురం. గ్రామం లో. బీజేపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలిసి పర్వతాపురం గ్రామంలోని శ్రీరామ నవమి సందర్భంగా దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎన్. ప్రకాష్ జైన్. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ మాట్లాడుతూ, ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామస్తులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్డు సమస్య, స్మశాన వాటికకు వెళ్లే మార్గం సమస్య, త్రాగునీటి సమస్యలను వివరించారు. ఈ సమస్యలను శ్రద్ధగా విన్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, వాటిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామప్రజలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## కంబగిరి స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి బి.సి.కి ఆహ్వానం


- శేషవస్త్రాలతో సత్కరించిన ఆలయ ఈఓ రామకృష్ణ



**అవుకు మార్చి 27 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అవుకు సమీపంలోని కొండకోనల మధ్య వెలసిన కంబగిరి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధనరెడ్డిని ఆలయ వర్గాలు ఆహ్వానించాయి. శుక్రవారం బనగానపల్లెలోని మంత్రి స్వగృహంలో ఆలయ ఈఓ రామకృష్ణ, సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి స్వామివారి శేషవస్త్రాలు, శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. **29 నుంచి ఉత్సవాలు** ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 3 వరకు జరగనున్న కంబగిరి నరసింహస్వామి కళ్యాణోత్సవ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి.. సమయానుకూలంగా ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# కుస్తీ యోధుడిగా రామ్ చరణ్..

## అంచనాలు పెంచిన 'పెద్ది' ఫస్ట్ గ్లింప్స్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక అందింది. ఆయన కథానాయకుడిగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి ఫస్ట్ గ్లింప్స్ విడుదలైంది. రామ్ చరణ్‌ను మునుపెన్నడూ చూడని అత్యంత రగ్గడ్, మాస్ అవతారంలో చూపించి దర్శకుడు బుచ్చిబాబు సినిమాపై ఆసక్తిని రేకెత్తించారు.

ఈ గ్లింప్స్ ప్రారంభంలో వినిపించే 'కుస్తీ అంటే బ్యాట్‌తో బంతికి ఎదురెళ్లే ఆట కాదురా.. ప్రాణంతో చావుకి ఎదురెళ్లే ఆట' అనే సంభాషణ, ఇది కేవలం క్రీడా నేపథ్య చిత్రం కాదని, ఓ యోధుడి జీవన్మరణ పోరాటమని దర్శకుడు చెప్పకనే చెప్పాడు. ఈ పవర్‌ఫుల్ డైలాగ్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కుస్తీ, క్రికెట్ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామాలో చరణ్ పాత్ర ఎంతో శక్తివంతంగా ఉండబోతున్నట్టు ఈ గ్లింప్స్ హింట్ ఇచ్చింది.విజువల్స్‌లో రామ్ చరణ్ మేకోవర్ అద్భుతమనే చెప్పాలి. కండలు తిరిగిన శరీరంతో, ఒంటి నిండా మట్టి పూసుకుని, చేతిలో గద పట్టుకుని నడుస్తున్న చరణ్‌ను చూస్తుంటే, 'రంగస్థలం'లోని చిట్టిబాబును మించిన మాస్ అవతార్ అనిపిస్తోంది. ఆయన కళ్లలో కనిపించే పౌరుషం, గంభీరమైన నడక గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ అందించిన నేపథ్య సంగీతం ఈ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది.


# సోదరుణ్ణి కోల్పోయా.. ఆ గడ్డి మందును బ్యాన్ చేయండి

## : నటుడు రాహుల్ రామకృష్ణ



ప్రముఖ సినీ నటుడు రాహుల్ రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక విజ్ఞప్తి చేశారు. అత్యంత ప్రమాదకరమైన 'పారాక్వాట్' అనే కలుపు (గడ్డి) మందును తక్షణమే నిషేధించాలని ఆయన కోరారు. మార్కెట్లో సులభంగా దొరుకుతున్న ఈ విష రసాయనం కారణంగా తాను తన సోదరుణ్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్యలకు సులభమైన మార్గంగా మారిందని, ఎందరో ప్రాణాలను బలిగొంటోందని చెబుతూ తెలంగాణ సీఎంవో, ప్రధానమంత్రి కార్యాలయాలను ట్యాగ్ చేస్తూ 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు.పారాక్వాట్ అనేది పొలాల్లో కలుపు మొక్కలను నాశనం చేయడానికి రైతులు విరివిగా ఉపయోగించే ఒక రసాయనం. ముఖ్యంగా పత్తి వంటి మెట్ట పంటలు, వరి పొలాల గట్ల మీద పెరిగే గడ్డిని తొలగించడానికి దీనిని వాడతారు. తక్కువ ధరకే లభించడంతో దాదాపు ప్రతి రైతు ఇంట్లోనూ ఇది అందుబాటులో ఉంటోంది. అయితే, ఇదే అనేక కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతోంది. క్షణికావేశంలో ఇంట్లో గొడవలు పడినవారు లేదా ఇతర సమస్యలతో బాధపడేవారు దీనిని తాగి ప్రాణాలు తీసుకుంటున్నారు.ఈ కలుపు మందు అత్యంత విషపూరితమైనది కావడంతో కొద్ది మోతాదులో తాగినా ప్రాణాలు కాపాడటం దాదాపు అసాధ్యమని వైద్యులు చెబుతున్నారు. ఆవేశం తగ్గాక బతకాలని వేడుకున్నా, వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదని, శరీరంలోని కీలక అవయవాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని వారు వివరిస్తున్నారు. ఈ విషం చర్మంపై పడినా, వాసన పీల్చినా ప్రమాదకరమే.ఈ మందు తాగి తెలంగాణలో ఏటా 6 వేల మంది వరకు చనిపోతున్నారని అంచనా

తెలంగాణలో పారాక్వాట్ తాగి ఏటా సుమారు 5,500 నుంచి 6,000 మంది చనిపోతున్నారని అంచనా. దేశవ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు 1000 కేసులు నమోదవుతున్నాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, 'డాక్టర్స్ ఎగైనెస్ట్ పారాక్వాట్ పాయిజన్' వంటి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీనిని పూర్తిగా నిషేధించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. కనీసం మండల వ్యవసాయ అధికారి సిఫార్సుతో, ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించి విక్రయించేలా నిబంధనలు కఠినతరం చేయాలని పలువురు సూచిస్తున్నారు.



# మహిళలు 'సారీ' చెప్పే అలవాటును ఆపాలి : సమంత

హీరోయిన్ సమంత రూత్ ప్రభు సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై మరోసారి తన గళాన్ని బలంగా వినిపించారు. గుర్తింపు పొందాలన్నా, తమను తాము నిరూపించుకోవాలన్నా మహిళలు ప్రతిదానికీ రెట్టింపు కష్టపడాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. మహిళల స్థితిగతులపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా పంచుకున్నారు. ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సమాజంలో ఇతరుల సౌకర్యం కోసం మహిళలు తమ అభిప్రాయాలను, షెడ్యూళ్లను, చివరికి తమ ఆశయాలను కూడా త్యాగం చేయడం ఒక సాధారణ విషయంగా మారిపోయిందని సమంత పేర్కొన్నారు. తమ వ్యక్తిత్వాన్ని పక్కనపెట్టి ఇతరుల కోసం జీవించడం, వెనక్కి తగ్గడం మహిళలకు అలవాటైపోయిందని అన్నారు. ఈ త్యాగాలను చాలాసార్లు వారే గుర్తించలేని స్థితిలో ఉంటారని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మహిళలకు ఆమె ఒక ముఖ్యమైన పిలుపునిచ్చారు. పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువగా క్షమాపణలు చెబుతుంటారని, ప్రతి చిన్న విషయానికీ 'సారీ' చెప్పే అలవాటును ఇకనైనా ఆపాలని సూచించారు. "మనం మన స్థానాన్ని అర్హతతోనే సంపాదించుకున్నాం. కాబట్టి ఎవరైనా ప్రశంసించినప్పుడు దాన్ని గర్వంగా స్వీకరించాలి" అని సమంత అన్నారు.సినిమాల విషయంలో సామ్ మాట్లాడుతూ.. ఒక చిత్రాన్ని 'ఫీమేల్ లీడ్' సినిమా అని ప్రత్యేకంగా ట్యాగ్ చేయాల్సిన అవసరం లేని రోజు రావాలని ఆకాంక్షించారు. మహిళా పాత్రలు కేవలం హీరోకు సహాయపడేవిగా కాకుండా, స్వతంత్రంగా నిలబడేలా శక్తిమంతంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే షూటింగ్ సెట్స్‌లో మహిళల భద్రత అనేది ఒక చర్చనీయాంశంగా కాకుండా పరిశ్రమలో ఒక ప్రాథమిక ప్రమాణంగా మారాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి నటి సెట్‌లో పూర్తి భద్రతా భావంతో పనిచేసే వాతావరణం ఉండాలని సమంత కోరారు.



# పెళ్లిపై నాకు మంచి అభిప్రాయం లేదు


## : సాయిపల్లవి

టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సంపాదించుకున్న సాయిపల్లవి... పెళ్లి గురించి, తన వ్యక్తిగత భావోద్వేగాల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తనకు పెళ్లిపై పెద్దగా మంచి అభిప్రాయం లేదని ఆమె తెలిపింది. పెళ్లైన వారు కూడా పెళ్లి చేసుకోవద్దని తనకు సలహా ఇస్తున్నారని చెప్పింది. అందుకే తనకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని తెలిపింది. ఒంటరిగానే తాను చాలా ప్రశాంతంగా ఉన్నానని, ప్రస్తుతం తన దృష్టంతా సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది.అయితే, అర్ధరాత్రి పూట ఏమీ తినకుండా ఏడుస్తూ కూర్చునే అలవాటు ఉందని తెలిపింది. ఆ సమయంలో కేవలం తన తల్లి మాత్రమే తనకు తోడుగా ఉంటుందని చెబుతూ ఆమె ఎమోషనల్ అయ్యారు. దీంతో, బయటకు ఎంతో నవ్వుతూ కనిపించే సాయి పల్లవి మనసులో ఇంతటి సున్నితత్వం, ఏదో తెలియని బాధ ఉన్నాయా? అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

# తిరుమలలో సింపుల్ గా బెల్లంకొండ శ్రీనివాస్ పెళ్లి?

టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పెళ్లి వార్తలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. డెస్టినేషన్ వెడ్డింగ్స్ హడావుడిలో ఉన్న నేటి కాలంలో, ఈ యువ హీరో మాత్రం ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో అత్యంత నిరాడంబరంగా వివాహం చేసుకోవాలని నిర్ణయించుకోవడం విశేషం.

బెల్లంకొండ శ్రీనివాస్ తన మనసు గెలిచిన అమ్మాయి కావ్యను మనువాడబోతున్నారు. ఈ నెల మొదట్లో జరిగిన ఒక ఫ్యామిలీ ఫంక్షన్‌లో ఆమెను పరిచయం చేసినప్పుడే అందరూ అది నిశ్చితార్థం అనుకున్నారు, కానీ అది కేవలం ఇరు కుటుంబాలు కలుసుకున్న సందర్భం మాత్రమేనని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇక ఇప్పుడు పెళ్లికి సంబంధించిన కీలక తేదీలు బయటకు వచ్చాయి. ఏప్రిల్ 5న హైదరాబాద్‌లో బెల్లంకొండ శ్రీనివాస్ - కావ్యల నిశ్చితార్థం ఘనంగా జరగనుంది. ఏప్రిల్ 29న కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా తిరుమలలో వీరిద్దరి వివాహం చాలా సింపుల్‌గా, కేవలం సన్నిహితుల సమక్షంలో జరగబోతోంది. మే 1న హైదరాబాద్‌లో టాలీవుడ్ ప్రముఖులు, రాజకీయ నాయకుల కోసం భారీ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు.



# నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' వచ్చేస్తున్నాడు..

అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 17న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు శుక్రవారం వెల్లడించింది. ఈ ప్రకటనతో నాగశౌర్య అభిమానులు, సినీ ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రామ్ దేశిన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. "విజయాన్ని, ఉత్సాహాన్ని, హై-వోల్టేజ్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండండి" అంటూ నిర్మాణ సంస్థ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఇప్పటికే విడుదలైన టీజర్‌తో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.

ఈ టీజర్‌లో నాగశౌర్య రగ్డ్, అగ్రెసివ్ లుక్‌లో స్టైలిష్‌గా కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు, హై-ఆక్టేన్ మూమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకుంది. నాగశౌర్యతో పాటు సముద్రఖని, నరేశ్, సాయికుమార్, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ వంటి కీలక నటీనటులు కనిపించడంతో, సినిమాలో యాక్షన్‌తో పాటు కామెడీ కూడా ఉంటుందని స్పష్టమవుతోంది.ఈ చిత్రంలో నాగశౌర్య సరసన విధి హీరోయిన్‌గా నటిస్తుండగా, తమిళ నటుడు సముద్రఖని 'వరదా రెడ్డి' అనే కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణ ప్రముఖ సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్. చాలా కాలం తర్వాత ఆయన ఈ చిత్రంతో తెలుగులోకి రీఎంట్రీ ఇస్తున్నారు. రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

